















TELANGANA RISING 2047

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2025

Vol. VII, Issue 36




## NATIONAL HANDLOOM DAY

టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
AUGUST 2025
Vol. VII, Issue 36
http:softnet.telangana.gov.in



"ఆధునికత" సంప్రదాయాల మీద దాడిచేసి దేశాల సంస్కృతుల్ని తెరమరుగు చేస్తాయి. కానీ, అఖండ భారతావని కాలం మాయలో పడి తన సంప్రదాయ మూలాల్ని వదులుకోలేదు. అందులో తనదైన సంప్రదాయ వారసత్వ సంపదైన చేనేత ఒకటి. భారతీయ చేనేత కళాకారుల సృజనతో వారి ప్రతిభ అంతర్జాతీయంగా ఖ్యాతి గడించింది. ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతది రెండవ స్థానం, కుటీర పరిశ్రమల కింద కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నది. అలాంటి పరిశ్రమ ఫ్యాక్టరీ ఉత్పత్తులు మొదలైన నాటినుంచి కుంటుపడింది. భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచిన చేనేత కళ అంతరించిపోకూడదని, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో 1905లో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా చేయాలని తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాపోలు ఆనంద్ భాస్కర్ ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించింది. అందుకు ప్రతిగా ప్రతీ భారతీయుడు కనీసం 15 –20% చేనేత తయారీలు కొనగలిగితే, వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది, చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించగలుగుతాయి.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- తల్లిపాలు – పోషకాహార ప్రాముఖ్యత: ప్రత్యేక కార్యక్రమం
- స్ఫూర్తి: బహుముఖ ప్రజ్ఞాశాలి నట్రాజ్ భట్ తో పరిచయం
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ పాఠాలు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి పరీక్షల పై శిక్షణా క్లాసులు
- ఆర్థిక అక్షరాశ్యతా కార్యక్రమం: ఫైనాన్షియల్ హైజీన్
- కరెంట్ అఫైర్స్ – ఆగస్టు 2025 – ముఖ్యమైన తేదీలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల నోటిఫికేషన్లు
- ఆరోగ్యమిత్ర: పురుషుల ఆరోగ్యానికి ముప్పు "ప్రొస్టేట్ క్యాన్సర్"
- రైతుమిత్ర: చెఱకు సాగు – విలువ ఆధారిత బెల్లం ఉత్పత్తులు
- టి–సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


## తల్లిపాలు – పోషకాహార ప్రాముఖ్యత: ప్రత్యేక కార్యక్రమం



పిల్లల పెరుగుదలలో తల్లిపాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని యూనిసెఫ్ స్టేట్ కన్సల్టెంట్, డాక్టర్ విక్రమ్ రెడ్డి అన్నారు. కమీషనరేట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫేమిలీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో టి–సాట్ వేదికగా "తల్లిపాలు మరియు పోషకాహారం ప్రాముఖ్యత" అనే అంశంపై జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తల్లిపాలు ఇవ్వడంలో ఉత్తమ పద్ధతులు, నవజాత శిశువులు మరియు చిన్న పిల్లల సంరక్షణ పై అవగాహన కల్పించారు డాక్టర్ విక్రమ్ రెడ్డి. తల్లిపాలలో పోషకాలు, రోగనిరోధక శక్తి గుణాలు, ఆరోగ్యాభివృద్ధికి దోహదం చేసే అంశాలున్నాయని, ఐక్యూ పెరుగుతుందని, మాతృత్వ ప్రయోజనాలున్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రసవించిన తరువాత వచ్చే పశుపురంగు చిక్కటి పాలల్లో ప్రతిరోధకాలుంటాయని, జాండీస్ రాకుండా కాపాడుతుందని పేర్కొన్నారు. ఆశా వర్కర్స్, ఎఎన్ఎమ్, అంగన్వాడి సిబ్బంది కలసి ప్రతీ ఇంటికి వెళ్ళి తల్లిపాలు మరియు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్డిపి), స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ నేషనల్ ఇమ్మ్యునైజేషన్ షెడ్యూల్ లో రోగనిరోధక టీకాలు, అలాగే ప్రసవాల వివరాలు ఏవిధంగా పొందుపరచాలో సమగ్రంగా వివరించారు.

### RRB GROUP - D

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్ – డి పోటీ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న ఔత్సాహికులను ఉద్దేశించి పరీక్ష నిర్వహించబోతున్న వివిధ పాఠ్యాంశాలపై...

Continued on page 04

### GENREAL STUDIES

పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని పరీక్షలకు సరిపోయేలా పాఠ్యాంశాల సిలబస్ ఆధారంగా టి–సాట్ పలు శిక్షణా తరగతులను ప్రత్యేక శ్రద్ధతో రూపొందించి ప్రసారం చేస్తున్న సం...

Continued on page 02

### CURRENT AFFAIRS

ప్రతీ నెల నిర్దిష్టంగా కొన్ని దినోత్సవాలు, తేదీల ప్రాముఖ్యతలుంటాయి, వాటిని నెలయూనిట్గా టి–సాట్ నెట్వర్క్ అందిస్తుంది. అలా ఈ వారం తేదీల ప్రాముఖ్యతలని జనరల్ నాలెడ్జ్...

Continued on page 06

### AROGYAMITHRA

క్యాన్సర్ అనేది సాధారణంగా అందరిలోనూ కన్పిస్తుందని, ఆడా–మగ భేదం లేదని సీనియర్ కన్సల్టెంట్ ఆఫ్ రోబోటిక్ యూరో–అంకాలజిస్ట్, డాక్టర్ సంజయ్ అడ్ల అన్నారు...

Continued on page 08

### RAITHUMITHRA

దీర్ఘకాలిక పంట అయిన చెఱకు పంటను పండించటంలో అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని సోమవారం నాటి రైతుమిత్ర కార్యక్రమంలో నిజామాబాద్,...

Continued on page 09

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: బహుముఖ ప్రజ్ఞాశాలి నట్రాజ్ భట్ తో పరిచయం





ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్, పెయింటర్, రైటర్, డ్యాన్సర్, మేకప్ ఆర్టిస్ట్, డైరెక్టర్, అలాగే 7 నంది అవార్డులను గెలుచుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి సి. నట్రాజ్ భట్ తో ముచ్చటించడం జరిగింది ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో. ఆ సందర్భంగా భట్ మాట్లాడుతూ తాతతండ్రుల ప్రోత్సాహంతో తనకు కళారూపాలన్నింటిలో ఇష్టం ఏర్పడిందని అన్నారు. చిన్నప్పుడే మద్రాసు దూరదర్శన్ లో పదవీ బాధ్యతలు నిర్వహించానని అన్నారు. తనను మేకప్ ఆర్టిస్టుగా పీతాంబరం ఎన్నుకోవడం, బాలచందర్ వద్ద డైరక్షన్ రంగంలో బాధ్యతలు చేపట్టడం ఎప్పటికీ మరచిపోలేనని అంటారు నట్రాజ్ భట్. అంతేకాదు పెద్దపెద్ద కళాకారులతో పనిచేయడం కూడా మరచిపోలేనని అంటారు. హైదరాబాద్ దూరదర్శన్ లో పనిచేస్తున్నప్పుడు తను చేసిన మువ్వా సీరియల్ కు ఐదు, సమత అనే కార్యక్రమానికి రెండు నంది అవార్డులు వచ్చాయని అన్నారు. పిల్లలు కళా రూపాలను నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 04

- మొదటి ప్రపంచ యుద్ధం బ్రిటన్ జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో ప్రారంభమైంది – 1914
- ప్రముఖ హిందీ సినీ గాయకుడు కిషోర్ కుమార్ జననం – 1929
- నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభించబడింది – 1967
- భారతదేశం యొక్క మొట్టమొదటి అణు పరిశోధన రియాక్టర్ 'అప్సర' ప్రారంభించబడింది – 1956
- ప్రముఖ తెలుగు కవి జంధ్యాల పాపయ్య శాస్త్రి జన్మదినం – 1912
- పెర్సీ షెల్లీ (ఇంగ్లీష్ రొమాంటిక్ కవి) జననం – 1792
- బరాక్ ఒబామా (అమెరికా మాజీ అధ్యక్షుడు) పుట్టినరోజు – 1961
- రెడ్ క్రాస్ సొసైటీ బ్రిటన్లో స్థాపించబడింది – 1870
- కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్ పుట్టినరోజు – 1954
- జాతీయ స్నేహ దినోత్సవం (ఆగస్టు మొదటి ఆదివారం)

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాఠాలపై అవగాహన




పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని పరీక్షలకు సరిపోయేలా పాఠ్యాంశాల సిలబస్ ఆధారంగా టి-సాట్ పలు శిక్షణా తరగతులను ప్రత్యేక శ్రద్ధతో రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమవుతున్న పాఠాలకు విశేష ఆదరణ లభించడం విశేషం. ఔత్సాహికులను ఆకట్టుకున్న గతవారం తరగతులను ఓ సారి పరికిద్దాం. ఇండియన్ ఎకానమీలో నిరుద్యోగము, పేదరికము, జాతీయ ఆదాయం నాలుగు భాగాలు ప్రసారమవగా, ప్రాచీన భారతదేశ చరిత్రలో భాగంగా కుతుబ్ షాహీలు, సర్వాయిపాపన్న గౌడ్, నిజాం రాజ్యం మూడు భాగాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ జాగ్రఫీలో మినరల్స్, పరిశ్రమలు, పర్యాటక రంగం, ఎలక్ట్రిసిటీ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు నిపుణులు. రీజనింగ్ సబ్జెక్టులో కంప్లీషన్ ఆఫ్ ఫిగర్స్, ఫిగర్ మ్యాట్రిక్స్, గ్రూపింగ్ ఆఫ్ ఫిగర్స్, డైస్ మొదలైన అంశాలపై సమగ్ర విశ్లేషణ చేశారు నిపుణులు.



All Rights Re-

Continuation...

# GENERAL STUDIES


| |
|---|
| Indian Economy - Unemployement - Nirudyogamu (Part-1) \| General Studies For All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-2) \|\| General Studies for All CE |
| Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Reasoning (Non Verbal) - Completion Of Figure \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Unemployement (నిరుద్యోగం) (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-3) \|\| General Studies for All CE |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Reasoning (Non Verbal) - Embedded Figure \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-4) \|\| General Studies for All CE |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Poverty \| General Studies for All Competitive Exams |
| Reasoning (Non Verbal) - Formation Of Figure \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - National Income (Part - 1)\| General Studies for All Competitive Exams |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-1) \| General Studies for All CE |
| Reasoning (Non Verbal) - Figure Matrix \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు - సర్వాయి పాపన్న గౌడ్ \|\| General Studies for All CE |
| Indian Economy - National Income (Part - 2)\| General Studies for All Competitive Exams |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-2) \| General Studies for All CE |
| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part - 3)\| General Studies for All Competitive Exams |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - India - Electricity (భారత దేశం - విద్యుత్ శక్తి) (Part-1) \| GS for All CE \| T-SAT |
| Reasoning (Non Verbal) - Dice (Part-1) (పాచికలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part - 4)\| General Studies for All Competitive Exams |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-3) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - Agriculture (వ్యవసాయం) (Part-1) \| General Studies for All Competitive Exams\|T-SAT |
| Reasoning (Non Verbal) - Dice (Part-2) (పాచికలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |




All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 05

- నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ (అమెరికన్ వ్యోమగామి
- భారత క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ పుట్టినరోజు – 1969
- బెజవాడ గోపాల్ రెడ్డి (AP- మాజీ CM) పుట్టినరోజు – 1907
- ప్రముఖ హాలీవుడ్ నటి మార్లిన్ మన్రో మరణం – 1962
- జస్టిస్ లీలా సేథ్ హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యారు – 1991
- లాలా అమర్‌నాథ్ మరణం (భారతదేశపు మొదటి క్రికెట్ కెప్టెన్) – 2000
- నెల్సన్ మండేలాను అదుపులోకి తీసుకొని జైలులో పెట్టారు – 1962
- ప్రముఖ తెలుగు ప్రముఖ తెలుగు, హిందీ, తమిళం మరియు కన్నడ సినిమా నటి జెనీలియా పుట్టినరోజు – 1987
- హోండా కంపెనీ ని స్థాపించిన సొయిచిరో హోండా మరణం – 1991
- భారతీయ సినీ నటి కాజోల్ పుట్టినరోజు - 1974

## రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి పరీక్షల పై శిక్షణా తరగతులు




దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్ – డి పోటీ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న ఔత్సాహికులను ఉద్దేశించి పరీక్ష నిర్వహించబోతున్న వివిధ పాఠ్యాంశాలపై కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది టి–సాట్ నెట్వర్క్. గత వారం జరిగిన కార్యక్రమాలలో ప్యూర్ మ్యాథ్స్ సబ్జెక్టుకు సంబంధించి వాల్యూమ్స్–సర్ఫేస్ ఏరియాస్, నంబర్ సిస్టమ్స్ పై ప్రశ్నల రూపంలో సమగ్రంగా నిపుణులు వివరించారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో భాగంగా ఆటమిక్ స్ట్రక్చర్, కెమికల్ బాండింగ్, క్లాసిఫికేషన్ ఆఫ్ ఎలిమెంట్స్ మొదలైన పాఠ్య భాగాలను వివరించారు. సోషల్ ఎక్స్క్లూజన్ లో మహిళలు, ట్రాన్స్ జెండర్ సమస్యలు, ట్రైబ్స్, చిల్డ్రన్ మొదలైన పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ హిస్టరీలో ఆర్యన్ కల్చర్, షోడశ మహాజనపదాలు, బుద్ధిజమ్, జైనిజం వంటి పాఠ్య భాగాలను కూలంకషంగా వివరించడం జరిగింది.

"లేని గొప్పతనాన్ని ప్రదర్శిస్తే… నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడుతుంది" – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group D - Pure Maths - Volumes & Surface Areas (Part-1) \| T-SAT |
| RRB Group - D\| General Science - Chemistry - Atomic Structure (పరమాణు నిర్మాణం) (Part-2) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - మహిళలు (పార్ట్-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient)- Aryan Culture (ఆర్యుల సంస్కృతి) (Part-1) \| T-SAT |
| RRB Group D - Pure Maths - Volumes & Surface Areas (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient)- Aryan Culture (ఆర్యుల సంస్కృతి) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Chemical Bonding (Part-1) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - మహిళలు (పార్ట్-2) \| T-SAT |
| RRB Group D - Pure Maths - Volumes & Surface Areas (Part-3) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient)- Aryan Culture (ఆర్యుల సంస్కృతి) (Part-3) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Chemical Bonding (Part-2) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - NCRB Report \| T-SAT |
| RRB Group D - Pure Maths - Volumes & Surface Areas (Part-4) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Shodas Mahajanapadas (షోడశ మహాజనపదాలు) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Chemical Bond - Concepts \| T-SAT |
| RRB Group D - Social Exclusion - ట్రాన్స్ జెండర్ సమస్యలు \| T-SAT |
| RRB Group D - Pure Maths - Number System (సంఖ్యా వ్యవస్థ) (Part-1) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Classification of Elements (Part-1) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - Tribes (తెగలు) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religion Buddhism (బౌద్ధ మతము) (Part-1) T-SAT |
| RRB Group D - Pure Maths - Number System (సంఖ్యా వ్యవస్థ) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Classification of Elements (Part-2) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - Children (బాలలు) (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religion Buddhism (బౌద్ధ మతము) (Part-2) T-SAT |
| RRB Group D - Pure Maths - Number System (సంఖ్యా వ్యవస్థ) (Part-3) \| T-SAT |
| RRB Group - D \| General Science : Chemistry - Periodic Properties \| T-SAT |
| RRB Group D - Social Exclusion - Children (బాలలు) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religions - Jainism (జైన మతము) \| T-SAT |

"మంచి పనులకు పునాది క్రమశిక్షణే, అది పాఠశాలలో ఉపాధ్యాయుల ద్వారా లభిస్తుంది" – –సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆర్థిక అక్షరాశ్యతా కార్యక్రమం: ఫైనాన్షియల్ హైజీన్





ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆర్థిక భద్రత గురించి జిఎన్ఐటి కాలేజీ విద్యార్థిణులు హిరణ్మయి, మానసలు వివరించారు. ఏదైన వస్తువు కొనుగోలు చేయాలంటే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసే సమయంలో సైబర్ క్రైమ్ జరిగే అవకాశముందని మానస పేర్కొన్నారు. మన సమాచారమంతా క్రైమ్ చేసేవారి వద్దకు చేరి మన సంపదనంతా కోల్పోయే అవకాశముంటుందని, కాబట్టి జాగ్రత్తలు వహించాలని అన్నారు. మనల్ని ఆకట్టుకునేలా కొన్ని ప్రకటనలు మన మొబైల్ లో వచ్చేటప్పుడు, మాల్ వేర్ మన సిస్టమ్స్ లో చేరే అవకాశమున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను హిరణ్మయి వివరించారు. అనవసమైన యాప్స్ ను తొలగించుకొంటే స్కామ్స్ నుండి బయటపడవచ్చని మానస చెప్పగా, మాల్ వేర్ యాప్స్ నుంచి బయట పడాలంటే కొన్ని సేఫ్ సాఫ్ట్ వేర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, తద్వార కొంతవరకు భద్రత కలుగుతుందని హిరణ్మయి వివరించారు. ఆర్థికపరమైన లావాదేవీలు చేసేటప్పుడు ఒకటికి పదిసార్లు తనిఖీ చేసుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు– ఆగస్టు 06

- హిరోషిమా డే (యుఎస్ఎ చేత హిరోషిమా నగరంపై అణు బాంబు దాడి). ప్రపంచ హిరోషిమా రోజు" గా పాటిస్తారు – 1945
- పెన్సిలిన్ కనిపెట్టిన శాస్త్రవేత్త సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జననం – 1881
- తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జననం – 1934
- భారతదేశపు మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీ 'హర్ష' బొంబాయిలో జన్మించింది – 1986
- తెలుగు అకాడమీ పనిచేయడం ప్రారంభించింది – 1968
- సుందూర్ గుంటూరు జిల్లాలో దళితులపై దాడి జరిగిన రోజు – 1991
- జమైకా స్వాతంత్ర్య దినోత్సవం – 1962
- డాక్టర్ ఆచంట లక్ష్మీపతి (ఆయుర్వేద వైద్యుడు) మరణం - 1962

## కరెంట్ అఫైర్స్ – ఆగస్టు 2025 – ముఖ్యమైన తేదీలు




ప్రతీ నెల నిర్ధిష్టంగా కొన్ని దినోత్సవాలు, తేదీల ప్రాముఖ్యతలుంటాయి, వాటిని నెలయూనిట్గా టి-సాట్ నెట్వర్క్ అందిస్తుంది. అలా ఈ వారం తేదీల ప్రాముఖ్యతలని జనరల్ నాలెడ్జ్ లో బాగంగా వివరిస్తూనే కరెంట్ అఫైర్స్ గా ఆగస్టు మాసానికి సంబందించిన ప్రత్యేకతలను సైతం అందజేయడం జరిగింది. ఆగస్టు 3న అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవానికి సంబందించిన ప్రాముఖ్యత ఏంటి, ఎలా ప్రారంబమైంది వంటి వివరాలు మొదలు హిరోషిమాకు 6వ తేదీకి ఉన్న సంబందం ఏంటి, క్విట్ ఇండియా ఉద్యమంలో 8వ తేదీ ప్రాముఖ్యత ఏంటి, ఇలా 30 వ తేదీ వరకూ ఉన్న అంశాలను ఇందులో వివరించారు

"పొట్ట ఆకలి తీరేందుకు ఆహారం తింటే, మెదడు ఆకలి తీర్చేందుకు విషయాన్వేషణ చేయాలి" – అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల నోటిఫికేషన్లు

## ఉద్యోగాలు :

- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్ ,అగ్రి మార్కెటింగ్ ఆఫీసర్ ,అగ్రి మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జూనియర్ అసోసియేట్ పోస్టులు
- బెంగళూరు – భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రన్ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్ ,గ్రేడ్–1 ప్రాసెస్ అసిస్టెంట్ పోస్టులు
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వెల్త్ మేనేజర్ పోస్టులు
- ఇండియన్ నేవీలో షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్.ఎస్.సీ) ఆఫీసర్ – జూన్ 2026 కోర్సులో ప్రవేశాలు
- న్యూఢిల్లీలో నేషనల్ సైన్స్ సెంటర్ లో టెక్నీషియన్ ,ఆర్టిస్ట్ ,ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ,టెక్నికల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- చెన్నై – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో పోస్ట్ డాక్టోరల్ ఫెలో షిప్ పోస్టులు
- సీఎస్ఐఆర్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రిసెర్చ్ లో సైంటిస్ట్ ,సీనియర్ సైంటిస్ట్ ,ప్రిన్సిపల్ సైంటిస్ట్ పోస్టులు
- యురేనియం కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో మైనింగ్ మేట్ పోస్టులు
- హైదరాబాద్ – నల్సార్ యూనివర్సిటీలో లీగల్ కన్సల్టెంట్ పోస్టులు
- ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ లో క్లర్క్ పోస్టులు
- ముంబై - వెస్టర్న్ రైల్వేలో గ్రూప్– సి ,డి పోస్టులు
- హైదరాబాద్ – నిమ్స్ లో టెక్నీషియన్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్ ,డిప్యూటీ మేనేజర్ ,అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్ ,సీనియర్ మేనేజర్ ,చీఫ్ మేనేజర్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 07

- కెన్యా & టాంజానియాలోని యుఎస్ రాయబార కార్యాలయాలపై ట్రక్ బాంబు పేలుళ్లు – 1998
- భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మరణం – 1941
- వ్యవసాయ శాస్త్రవేత్త M.S. స్వామినాథన్ పుట్టిన రోజు – 1925
- ఐవరీ కోస్ట్ స్వాతంత్ర్య దినోత్సవం – 1960
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం కరుణానిధి మరణం – 2018
- తెలుగు చిత్ర హాస్యనటుడు సుత్తివేలు జయంతి – 1947
- జాతీయ చేనేత దినోత్సవం

## ఆరోగ్యమిత్ర: పురుషుల ఆరోగ్యానికి ముప్పు "ప్రొస్టేట్ క్యాన్సర్"



క్యాన్సర్ అనేది సాధారణంగా అందరిలోనూ కన్పిస్తుందని, ఆడా–మగ భేదం లేదని సీనియర్ కన్సల్టెంట్ ఆఫ్ రోబోటిక్ యూరో–అంకాలజిస్ట్, డాక్టర్ సంజయ్ అడ్ల అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "పురుషుల ఆరోగ్యానికి ముప్పు – ప్రొస్టేట్ క్యాన్సర్" అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ కు పూర్వ చరిత్ర చాలా ఉందని, కాని అప్పట్లో గుర్తించడం కష్టమయ్యేదని అన్నారు. ప్రస్తుతం రోగ నిర్ధారణ పరీక్షలు ఎక్కువగా వినియోగంలోకి రావడంతో క్యాన్సర్ పట్ల అవగాహన పెరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే పురుషులలో ప్రొస్టేట్ క్యాన్సర్ సర్వసాధారణమని పేర్కొన్నారు డా. సంజయ్. నాలుగో స్టేజ్ లో మాత్రమే ప్రొస్టేట్ క్యాన్సర్ కన్పిస్తుందని, ముందుగానే వ్యాధిని మనం కనుక్కోగలిగితే నయం చేయవచ్చని అన్నారు. ప్రొస్టేట్ క్యాన్సర్ అంటే ఏమిటి, లక్షణాలేమిటి, ఎలా నిర్ధారిస్తారు, ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది, ఏ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి, చికిత్సల తరువాత దుష్పరిణామాలు ఏవైనా ఉంటాయా మొదలైన విషయాలను సమగ్రంగా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 08

- క్విట్ ఇండియా తీర్మానం బొంబాయి ఎఐసిసి సెషన్‌లో ఆమోదించింది – 1942
- తిరుపతి వేంకట కవులలో ఒకడైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జననం – 1870
- మాజీ మావోయిస్టు, గ్యాంగ్‌స్టర్ నయీమ్‌ని ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు హత్య చేశారు – 2016
- యెల్లాప్రగడ సుబ్బారావు (భారతీయ జీవరసాయనవేత్త) మరణం – 1948
- ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు రోజర్ ఫెడరర్ పుట్టినరోజు – 1981
- ప్రముఖ రచయిత్రి పి.యశోదారెడ్డి జననం – 1929
- ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ మరణం – 2010

"శాంతంగా ఉండే వారి మనసు స్వర్గంలాంటిది" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 09

- ప్రపంచ స్వదేశీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం / ప్రపంచ ఆదివాసి దినోత్సవం
- జపాన్ లోని నాగసాకి పట్టణముపై అమెరికా అణుబాంబు ప్రయోగించింది – 1945
- క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం (ఆగస్టు క్రాంతి దివాస్) – 1942
- సింగపూరు జాతీయదినోత్సవం 1965
- తెలుగు సినిమా నటుడు ఘట్టమనేని మహేశ్ బాబు పుట్టినరోజు – 1975
- తెలుగు రచయిత జాలాది రాజారావు జననం - 1932



### రైతుమిత్ర: చెఱకు సాగు – విలువ ఆధారిత బెల్లం ఉత్పత్తులు

దీర్ఘకాలిక పంట అయిన చెఱకు పంటను పండించటంలో అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని సోమవారం నాటి రైతుమిత్ర కార్యక్రమంలో నిజామాబాద్, రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం నుంచి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఫిర్దాజ్ షహేనా అన్నారు. కలుపు ఎక్కువగా ఉండే గడ్డి సమస్య, పీక పురుగు, కాటుక తెగుళ్ళు పంటను ఆశించి రైతులను నష్టపరుస్తున్నాయని అన్నారు. అడవిపందుల వలన కూడా నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర, పూణేలో గల వసంత దాదా షుగర్ కేన్ సంస్థ ద్వారా వెలువడిన మూడు రకాలను, వుయ్యూరు నుండి విడుదలైన 93, 297 రకాలను తెలంగాణ రైతులు ఎక్కువగ సాగు చేస్తున్నారని అన్నారు. రుద్రూర్ వ్యవసాయ పరిశోధన స్థానం విడుదల చేసిన 2013R81 రకం కూడా సాగులో ఉందని పేర్కొన్నారు. పంటను వేసినప్పుడు తెగుళ్ళు రాకుండా విత్తనశుద్ధి చేయాల్సిన విధానాలను, పోషక యాజమాన్య పద్ధతులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా సేంద్రియ ఎరువులు వాడాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 10

- ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎ.ఎస్.వైద్య పూణేలో సిక్కు ఉగ్రవాదులు కాల్చి చంపారు – 1986
- భారతదేశ మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి జననం – 1894
- మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి జననం – 1914
- శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (ఎస్ఎల్వి -3) ప్రారంభించబడింది – 1979
- ఈనాడు మొదటి ఎడిషన్ వైజాగ్‌లో ప్రారంభమైంది – 1974
- యూరీ మాలెన్‌చెంకో అంతరిక్షం లో వివాహం చేసుకున్న తొలివ్యక్తిగా చరిత్రలో నిలిచాడు – 2003
- ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

"విజయం ప్రయాణమేగానీ గమ్యం కాదు" – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఆగస్టు 11th Rythumithra

04:00PM – 05:00PM

ఆగస్టు 12th Horticulture

04:00PM – 05:00PM

ఆగస్టు 13th Saagu Chattalu

04:00PM – 05:00PM

ఆగస్టు 17th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగస్టు 15th Aarogya Mithra 04:00PM – 05:00PM<br>ఆగస్టు 16th Vyavasayam 04:00PM – 05:00PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>ఆగస్టు 14th MANO MITHRA 04:00PM – 05:00PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు<br>RRB GROUP-D<br>05:00PM – 05:30PM 05:30PM –6:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | RRB GROUP-D 05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM 06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30PM - 11:00PM<br>12:30PM – 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM – 04:40PM<br>ఆగస్టు 17th AAROGYAMITHRA 11:00AM – 12:00PM<br>ఆగస్టు 17th MANOMITHRA 12:00PM – 01:00PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు<br>CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>ఆగస్టు 11 నుంచి ఆగస్టు 17 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>ఆగస్టు 11th Spoorthy 06:30PM – 07:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live

YouTube Subscribe  LIKE US ON facebook  Follow us on X

https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play  DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET